నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

మంగళవారం 26 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 26, 2023 | VIKARABAD | పేజీలు : 8 PAGES



కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

# వంద శాతం టార్గెట్

7వ పేజీలో..

- ఇంటర్‌లో ఉత్తమ ఫలితాల సాధనకు జిల్లా యంత్రాంగం కృషి
- ప్రత్యేక తరగతుల నిర్వహణ, వెనుకబడిన విద్యార్థుల దత్తత
- ఎంసెట్, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్ ప్రవేశ పరీక్షలకూ ప్రిపేర్
- కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీల్లోనూ బోధన, సదుపాయాలు
- వికారాబాద్ జిల్లావ్యాప్తంగా 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు
- గతేడాదితో పోలిస్తే పెరిగిన విద్యార్థుల సంఖ్య
- అత్యధికంగా తాండూరు జూనియర్ కాలేజీలో 1185 మంది విద్యార్థులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ కళాశాలల్లో సకల సౌకర్యాలు సమకూరడం, అనుభవజ్ఞులైన లెక్చరర్లు ఉండడంతో కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన అందుతున్నది. జిల్లావ్యాప్తంగా 9 ప్రభుత్వ జూనియర్ కాలేజీలుండగా, 4,500 మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పటికే ప్రతి కళాశాలలోనూ సిలబస్ పూర్తికాగా, రివిజన్ ప్రక్రియ కొనసాగుతున్నది. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్టులు నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకుని తీర్చిదిద్దుతున్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఎంసెట్, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్, నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది. అత్యధికంగా తాండూరు జూనియర్ కాలేజీలో 1185 మంది విద్యార్థులు ఉన్నారు.

– వికారాబాద్, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ)




సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## లోక్‌సభ స్థానాలపై..




# గులాబీ గురి

**చేవెళ్ల, భువనగిరి ఎంపీ స్థానాలను కైవసం చేసుకునేలా బీఆర్ఎస్ వ్యూహ రచన**

- చేవెళ్ల లోక్‌సభ పరిధిలో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం
- తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించిన కేటీఆర్
- పాల్గొన్న మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ తాజా, మాజీ ఎమ్మెల్యేలు
- మూడోసారి గులాబీ జెండా ఎగురేలా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్

8

లోక్‌సభ ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధమవుతున్నది. చేవెళ్ల, భువనగిరి లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకునేలా వ్యూహ రచన చేస్తున్నది. చేవెళ్ల ఎంపీ పరిధిలో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తుండగా, భువనగిరి ఎంపీ స్థానాన్ని ఒకసారి గెలుచుకోగా బీఆర్ఎస్‌కు గట్టి పట్టుండడంతో ఈ రెండు స్థానాలపై గులాబీ పార్టీ గురి పెట్టింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల వైఫల్యాలే ప్రచారస్త్రంగా మార్చుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలని పేర్కొన్నారు. మాజీ మంత్రి సబితారెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ తాజా, మాజీ ఎమ్మెల్యేలు సమావేశంలో పాల్గొని ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలో చర్చించారు. మూడోసారి చేవెళ్ల ఎంపీ స్థానాన్ని దక్కించుకునేలా కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

– రంగారెడ్డి, డిసెంబర్ 25 (నమస్తే తెలంగాణ)

## మదినిండా..

# ఏసయ్య

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటిన క్రిస్మస్ సంబురాలు
- భక్తులతో కిటకిటలాడిన చర్చీలు
- దైవ సందేశాలిచ్చి భక్తులను ఆశీర్వదించిన పాస్టర్లు
- కరుణామయుడి దర్శించుకుని తరించిన భక్తజనం
- ఏసుక్రీస్తు ప్రార్థనలు, కీర్తనలతో మార్మోగిన మందిరాలు
- చర్చీల్లో క్రిస్మస్ కేక్‌లను కట్ చేసిన పాస్టర్లు, ప్రజాప్రతినిధులు

లోపలి పేజీల్లో..

ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. తెల్లవారు జాము నుంచే తరలివచ్చిన భక్తులతో చర్చీలు కిటకిటలాడాయి. భక్తులు కరుణామయుడిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగితేలారు. లోకరక్షకుడు ఏసు ప్రభువు ప్రార్థనలు, భక్తిగీతాలతో మందిరాలు మార్మోగాయి. చర్చిల్లో పాస్టర్లు, ప్రజాప్రతినిధులు కేక్‌లను కట్ చేయగా, భక్తులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పాస్టర్లు దైవ సందేశాలిచ్చిన తర్వాత భక్తులను ఆశీర్వదించారు.

– న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ


వికారాబాద్ మెథడిస్ట్ చర్చిలో దైవసందేశాన్నిస్తున్న పాస్టర్


వికారాబాద్ మెథడిస్ట్ చర్చిలో దైవసందేశాన్ని వింటున్న భక్తులు


మొయినాబాద్ చర్చిలో ప్రార్థన చేస్తున్న యువతి

## చెరువులోకి దూసుకెళ్లిన కారు : ఒకరు మృతి

- క్షేమంగా బయటపడ్డ నలుగురు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

7